తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
25 ఆగస్టు 2025
పేజీలు : 08

## శిథిలావస్థలో వ్యవసాయ కార్యాలయం



**భీమదేవరపల్లి, ఆగస్టు 24(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వ్యవసాయ కార్యాలయం శిథిలావస్థలో ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గోడలు,పైకప్పు పాడై పోవడంతో అధికారులు పక్కఊర్లో ములుకనూరు లో రైతు వేదిక వద్ద విధులు నిర్వహిస్తున్నారు. దీంతో దూర ప్రాంతాల రైతులు విత్తనాలు,ఎరువులు,రాయితీలు వంటి పథకాల కోసం గంటల తరబడి తిరగాల్సి వస్తోంది.మా మండలంలోనే కార్యాలయం ఉన్నా పనులు పక్క ఊర్లో జరగడం వల్ల సమయానికి సేవలు అందుకోవడం కష్టమవుతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వ్యవసాయ కార్యాలయం భవనం కూలి పోతున్న స్థితిలో ఉన్న ప్రభుత్వ అధికారులు ఎందరో వస్తున్నారు.పోతున్నారు. ఈ వ్యవసాయ కార్యాలయాన్ని పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతు అనగానే కష్టపడి అన్నం పండించే వారు గుర్తుకొస్తాడు కానీ రైతు అతని అవసరాలను తీర్చే వ్యవసాయ కార్యాలయం శిథిలావస్థలో ఉండటం ఎంత వింతకరమైె ఆలోచించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందా అని మండలానికి వచ్చే రైతులు ప్రజలు వాపోతున్నారు.

కొత్త భవనం కట్టిస్తామని పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు చెప్పినా చర్య మాత్రం కనిపించలేదు.ప్రతి సంవత్సరం వర్షాలు పడితే గోడలు మరింత దెబ్బతింటున్నాయి.భవనం ఎప్పుడైనా కూలిపోతుందన్న భయం ఉంది. ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ప్రజా సౌకర్యం కోసం త్వరగా కొత్త కార్యాలయం నిర్మించాలి అని గ్రామస్థులు కోరుతున్నారు. రైతుల కోసం పథకాలు ప్రకటించడం ఒక వైపు,మండలంలో వ్యవసాయ కార్యాలయం శిథిలాలుగా ఉండటం మరో వైపు....ఇది పెద్ద విరుద్ధంగా.రైతు సంక్షేమం ప్రభుత్వం నిజంగా కోరుకుంటే,ముందుగా రైతు సేవలు కొత్త భవనం నిర్మాణం కేవలం సౌకర్యం కాదు,రైతులకు గౌరవం ఇవ్వడమే అని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## తైక్వాండో కరాటే అకాడమీ ప్రారంభోత్సవం



**లక్సెట్టిపేట ఆగస్టు 24 (జనంసాక్షి) :** లక్సెట్టిపేట్ మున్సిపాలిటీలో గురునానక్ ఫంక్షన్ హాల్ దగ్గర మంచిర్యాల్ జిల్లా తైక్వాండో సెక్రెటరీ మాస్టర్ జిల్లపెల్లి వెంకటస్వామి మంచిర్యాల్ జిల్లా తైక్వాండో అధ్యక్షులు బుజ్జిరామరావు సహకారంతో , జిల్లా ట్రెజరీ కామిల్ల సుధాకర్,మాస్టర్ ఆధ్వర్యంలో తైక్వాండో కరాటే అకాడమీ లక్షెట్టిపేట్ ఎస్సై గోపతి సురేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదమే కాదు, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి, క్రమశిక్షణను, మంచి అలవాట్లను పెంపొందించుకోవడానికి, సామాజికంగా ఎదగడానికి ఒక ముఖ్యమైన మార్గం. ఆధునిక జీవితంలో చదువుల భారం పెరిగి, పిల్లలు క్రీడలకు దూరమవుతున్నా, సందర్భంలో వాటి ప్రాముఖ్యతను గుర్తించి గుర్తుచేస్తూ ఇలా పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్,మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని వెంకటేష్ , దొంత నరసయ్య మడిపల్లి స్వామి ,శివ, శ్రీనివాస్, సప్ప రవి,కోచ్ లుగా మహేష్, మధుకర్,ప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థినులకు పోలీస్ శాఖ సహకారం



**పర్వతగిరి ఆగస్టు 24 (జనం సాక్షి) :** పర్వతగిరి మోడల్ స్కూల్ గర్ల్ హాస్టల్ విద్యార్థినిలు కొన్ని రోజులుగా బోరు నీటి విషయం లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ 11 వేల రూపాయలు వెచ్చించి కొత్త కనెక్షన్ ఇప్పించి విద్యార్థుల సమస్య ను పరిష్కరించడం జరిగింది. వివరాల్లోకి వెళితే హాస్టల్ భవనం నుండి 150 మీటర్ల దూరం లో ఉన్న స్టాటర్ పూర్తిగా పాడై బోరు నీటి విషయం లో ఇబ్బందులు ఎదురవుతుంటే అట్టి విషయాన్ని ఎమ్మార్సి సిబ్బంది అయిన గారె జయరాజ్ ఎస్సై దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కొత్త సర్వీస్ వైరు మరియు కొత్త స్టార్టర్ ఇప్పించి సమస్యను పరిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ అయిన నాజియా సల్మా హాస్టల్ వార్డెన్ గౌతమి హాస్టల్ విద్యార్థినిలు పర్వతగిరి ఎస్ ఐ కి కృతజ్ఞతలు తెలిపారు ఏర్పాటు కార్యక్రమం లో పర్వతగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేష్ సుందర్ లాల్ ఎమ్మార్సి సిబ్బంది గారె జయరాజ్ ఎలక్ట్రిషియన్ బానోత్ రమేష్ మోడల్ స్కూల్ గర్ల్ హాస్టల్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పోలీసింగ్‌ను తప్పుదారి పట్టించేందుకే సత్సంబంధాలా?

- పోలీసుల పరిచయంపై పాలకుల్లో పరుగులెందుకు...?
- పసికట్టి పక్కకు పెడతారా..?పైరవీలకు ప్రాధాన్యతిస్తారా...?
- పోలీస్ - ప్రజా నాయకుల తీరుపై ప్రజల ప్రశ్నల పర్వం




**రేగొండ, ఆగస్టు 24 ( జనం సాక్షి):** మండలంలో కొత్తగా ఎస్సై మారిన ప్రతిసారి నాయకులు చేస్తున్న వింత తంతు ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీస్తుంది.మండల కేంద్రంలో ఉన్న ఠాణాకు నూతన ఇన్స్పెక్టర్ గా ఎవరు బాధ్యతలు చేపట్టిన ప్రజా నాయకుల శాలువాలతో కూడిన పరిచయ కార్యక్రమమే ఆ చర్చకు కారణమైంది.

వార్త మెయిన్ 7లో

## ఘనంగా బడుగ వేడుకలు



**బెల్లంపల్లి, ఆగష్టు 24 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆదివారం బడగ పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో రెండు రోజుల పాటు పొలాల అమావాస్య వేడుకల్లో భాగంగా ఆదివారం బడగ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎద్దులను శుభ్రంగా కడిగి, పసుపురాసి అందంగా అలంకరించి, తిప్పుతూ పూజలు చేశారు. అనంతరం ఎద్దులతో ఊరేగింపు చేపట్టారు. పొలాల అమావాస్య రోజు భగవంతుడే సాక్ష్యాత్తు ఎద్దులను చూడటానికి వస్తాడని వారి నమ్మకం. అదే రోజు ప్రతి ఇంట్లో అమ్మవారికి ప్రత్యేక పిండి వంటలు, గారెలు వంటివి చేసి మూట కట్టి పక్కన పెట్టి గ్రామస్తులందరూ ఇంట్లో మూట కట్టి ఉన్న నైవేద్యాన్ని, వెదురుతో తయారు చేసిన కట్టెను ఊరి బయటనున్న అమ్మవారి ప్రదేశానికి తీసుకువెళ్తూ జాగేయ్ మాతరి , జగేయ్ అనే నినాదాలు చేస్తారు. వర్షాకాలంలో ప్రబలే జ్వరాలు, వాంతులు, విరోచనాలు వంటి రోగాల నుండి విముక్తి పొందాలని, గ్రామంలో ఉన్న జబ్బులు, దోమలు పారిపోవాలని కోరుకుంటూ ఊరి బయటనున్న అమ్మవారి ప్రదేశానికి చేరుకొని నైవేద్యాన్ని సమర్పించారు. తమ వెంట తెచ్చుకున్న నైవేద్యాన్ని అంతా ఒకేచోట కలిపి తిని అక్కడున్న వన మూలికలను ఇంటికి తీసుకెళ్లారు. శ్రావణ మాసం సందర్భంగా మద్య, మాంసాలకు దూరంగా ఉన్న పల్లె ప్రజానీకం బడగ వేడుక పేరుతో విందు, వినోదాలతో చిల్ అయ్యారు. పేద, ధనిక భేదం లేకుండా మాంసాహారులు కోళ్లు, మేకలతో విందులు చేసి వేడుకలు జరుపుకున్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన అక్షర సైనికులు



### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ నిప్రత్యేకంగా అభినందనలు తెలిపిన ఎస్సై రాజ్ కుమార్

**కొత్తగూడ ఆగస్టు 23 జనంసాక్షి:** గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో సందీప్ మరణించడం జరిగింది. అతని కుటుంబానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు షేక్ సల్మాన్ ఆధ్వర్యంలో ఒక క్వింటన్ 25 కిలోలు బియ్యంను కొత్తగూడ డైనమిక్ ఎస్సై రాజ్ కుమార్ చేతుల మీదగా బాధిత కుటుంబాలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తలు రాసేవాళ్లు కాదు, ప్రజల కష్టాల్లో ముందుండి అండగా నిలిచే అక్షర యోధులు లని ఇలాంటి హృదయపూర్వక సేవా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి" అని అన్నారు. సహాయం చేసిన జర్నలిస్టులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ కుమార్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, రాకేష్, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్ అలీ, అశోక్, గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, గ్రామ పెద్దలు యువ నాయకుడు బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**పెద్దవంగర ఆగష్టు 24(జనం సాక్షి )**మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ లో కి"200మంది"తో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్, ముఖ్య నేతలు, యూత్ నాయకులుమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దొంగ 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వం లోకి వచ్చార- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి.. ఇరవై ఏండ్ల అభివృద్ధి వెనక్కు పోయింది దొంగ హామీలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు. కాంగ్రెస్ హయాంలో యూరియాకు కొరత. యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారు రైతులకు రైతు బంధు, రైతు భీమా ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు యూత్ నాయకులు హరీష్, రామ్మూర్తి, వేణు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాటలో విద్యుత్ శాఖ

### విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

**కొత్తగూడ ఆగస్టు 24 జనంసాక్షి** :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మైలారం తండాలో పొలం బాట కార్యక్రమం కార్యక్రమం లో భాగంగా కొత్తగూడ, గంగారం మండలాల విద్యుత్ అధికారి డి.సురేష్ రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని అన్నారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం, లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ కి సమాచారం అందించాలని కోరారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ అన్మాన్డ్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...



## గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రైవేట్ ఎలక్ట్రీషన్లు జాగ్రత్తలు తీసుకోవాలి

### డివిజనల్ ఇంజనీర్ పి నాగేశ్వరరావు



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 24(జనంసాక్షి).** గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రైవేటు ఎలక్ట్రీషి యన్లు తగు జాగ్రత్తలు పాటించాలని ములుగు విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయన సూచనలు సలహాలు ఇచ్చారు. మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లకు/ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదు. మండపాలలో ఈఎల్సీబి అవసరమైన ఎంసీబీసీ ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వైరింగ్‌ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయాలనీ, వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలనీ. కనెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్‌తో ఉపయోగించాలనీ ఆయన తెలిపారు. సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదనీ, విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడాలి. అవసరమైతే తగిన ఇన్సులేషన్‌పెట్టాలని తెలిపారు. విద్యుత్ వైర్లు నేలమీద వేయరాదు. తప్పనిసరిగా వేయాల్సివస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సరైన ఎర్తింగ్‌తో 3-పిన్ ప్లగ్‌లు ఉపయోగించాలి. మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలని సూచించారు. సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత, సంబంధిత లైన్‌మన్ లేదా జేఎల్‌ఎం అనుమతి లేకుండా మార్పులు చేయరాదు. ఇన్వర్టర్ లేదాజనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. అన్ని ఇన్‌స్టలేష న్లకు సరైన ఎర్తింగ్ ఉందని నిర్ధారించాలి. తడి చేతులతో స్విచ్‌లు/స్విచ్ బోర్డులు లేదా ఏవైనా విద్యుత్ పరికరాలు తాకరాదని, పిల్లల భద్రత కోసం స్విచ్ బోర్డులను తగిన ఎత్తులో అమర్చాలి. ప్రతి మండపంలో భద్రతా జాగ్రత్తలపై ఫ్లెక్సీలు/పోస్టర్లు ఏర్పాటు చేయాలి. మండపాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ముందు వైరింగ్‌ను సంబంధిత ఓ అండ్ ఎం సిబ్బంది పరిశీలించాలి. ప్రతి మండపం ప్రవేశ ద్వారంలో ఎన్ పి డి సి ఎల్ టోల్‌ఫ్రీ నంబర్ 1912, సంబంధిత ఏఈ (ఆపరేషన్) మరియు లైన్‌మన్, జేఎల్‌ఎం ఫోన్ నంబర్లు రాయాలని డిఈ నాగేశ్వరరావు వివరించారు.

## గణపతి మండపాలను విద్యుత్ లైన్ల కింద ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఏర్పాటు చేయవద్దు

### ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 24 ( జనం సాక్షి )** :గణపతిమండపాలను విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్ఫార్మ ర్ ల దగ్గర ఏర్పాటు చేయవద్దని ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి శంకర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రేటెడ్ ఈ ఎల్ సి బి(ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్)అవసరమైన ఎంసీబీ లు పండల్స్ లో ఏర్పాటు చేయాలని, పోలీసులు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం వాలంటీర్లకు తప్పనిసరి గా ఐడి కార్డులు ఉండాలని అన్నారు. పండల్స్ వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషన్ తో చేయించాలని, వైరింగ్ లో ఎలాంటి జాయింట్లు లేవని తనిఖీ చేసి నిర్ధారించుకోవాలని, కనెక్ట్ చేయబడిన లోడుల ప్రకారం సరైన ఇన్సులేషన్తో రేటెడ్ కేబుల్ వైర్లను ఉపయోగించాలని, కేబుల్స్ ను హుకింగ్ చేయవద్దని అన్నారు. విద్యుత్ వైర్లు ఇనుప పైపులు తాకరాదని, తాకే ప్రదేశాలలో ఇన్సులేషన్ను అందించాలని, వైర్లను నేలపై ఉంచవద్ద ని, సరైన ఎర్తింగ్ తో మూడు పిన్ ప్లగ్ లు ఉపయోగిం చాలని అన్నారు. ఒకసారి సర్వీస్ వైరు పోలుకు అమ ర్చిన తర్వాత సంబంధిత ఏరియా లైన్మెన్, జేఎల్ఎం కు తెలియకుండా ఎటువంటి మార్పులు చేయకూడద ని, పిల్లల భద్రత కోసం స్విచ్ బోర్డులను సరైన ఎత్తులో ఏర్పాటు చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద భద్రత జాగ్రత్తల ఫ్లెక్సీలు, పోస్టర్లను ఏర్పాటు చేయాల ని తెలిపారు. టపాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ముందు వైరింగ్ ను సంబంధించిన ఏరియా ఓ అండ్ ఎం సిబ్బందితో తనిఖీ చేయించాలన్నారు. గణపతి మండప నిర్వాహకులు విద్యుత్ అధికారులకు సహక రించాలన్నారు. ఈ సమావేశంలో లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, లైన్మెన్లు వాసం శ్రీధర్, అన్వర్ పాష తదిత రులు పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఆగష్టు 24, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 344వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్తదాత (సౌదీదేశం) సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, సిద్దమల్ల రఘు, మాటూరి వరప్రసాద్, మేడిపల్లి రమేష్, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కేశబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి





**నర్సంపేట ఆగష్టు 24 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని పట్టణ అధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్. ఆదివారం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఆయన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ లేఖలు ద్వారా పంపడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్. వరంగల్ జిల్లా ఆర్ఎంపీల ఫోరం అధ్యక్షుడు జలగం రమేష్ .వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు. వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి. మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని కోరడం జరిగినది గత 20 నెలల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేయడము జరిగినది వారు అన్నారు ఉద్యమకారులను పట్టించుకోవడం లేదు అందువలన రాహుల్ గాంధీకి లేఖలు రాయడం జరిగినది ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షుడు గురజాల మురళీధర్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి బండి కొమురయ్య. నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త ఖానాపూర్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాములు. తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి పూసల సంఘం విరాళం

**బెల్లంపల్లి, ఆగష్టు 24, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ సేని రవి గీతాంజలి దంపతుల చిన్నారి పసికందు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం విధితమే. కోవిడ్ వాలంటీర్స్ నెన్నెల, గ్రామస్తులు విరాళాలు సేకరించి చిన్నారి వైద్యం కోసం అందజేశారు. కాగా ఆదివారం పూసల సంఘం ఆధ్వర్యంలో చిన్నారి వైద్యానికి 18000 వేల రూపాయలు అందజేశారు. చిన్నారి బాబు త్వరగా కోలుకోవాలని వారు ఆశించారు. ఈకార్యక్రమంలో టీపిఎస్ఎస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడ్ల సమ్మయ్య, మంచిర్యాల జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు ముద్రకోల తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ సారయ్య, జిల్లా కోశాధికారి సేని వెంకన్న, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కొటెం భద్రక్కకు విప్లవ జోహార్లు,భద్రక్క ఆశయాలను కొనసాగిద్దాం

## సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య.



**గూడూరు,ఆగస్టు23(జనంసాక్షి):**కామ్రేడ్ భద్రక్క ఆశయా సాధనకై మనమంతా ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డేమోక్రసి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య పిలుపునిచ్చారు.ఆదివారం గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ కోట్టెం వజ్జన్న జీవిత సహచరి కామ్రేడ్ కొట్టెం భద్రక్క ప్రగతిశీల మహిళా సంఘం సీనియర్ నాయకురాలు సంతాప సభ కామ్రేడ్ గజ్జి లింగన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌని ఐలయ్య హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ భద్రక్క ప్రగతిశీల మహిళా సంఘం సీనియర్ నాయకురాలుగా ఉంటూ, సమాజంలో మహిళలకు జరుగుతున్న లైంగిక వేధింపులకు,హింసలకు,దాడులకు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల మహిళా సంఘం నిర్వహించిన పోరాటాలలో భాగస్వామి అవుతూ, పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో స్త్రీ విముక్తి పోరాటాలలో చురుకుగా పాల్గొన్నరని,అంతేకాకుండా పార్టీ అజ్ఞాత దళాలకు సహకరిస్తూ,అన్నం పెట్టి అక్కున చేర్చుకున్న చరిత్ర కామ్రేడ్ భద్రక్కకు ఉందని,నిత్య నిర్బంధంలో కూడా పార్టీని కాపాడుకోవడంలో తనదైన పాత్రను నిర్వహించిందని తెలిపారు.కామ్రేడ్ వజ్జన్నకు ఏనాడు కూడా అడ్డంకిగా మారకుండా పార్టీలో పని చేయుటకు ఎల్లవేళలా సహకరిస్తూ,తనను ముందు నడిపించిన త్యాగశీలి,తన అకాల మరణం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,ప్రగతిశీల మహిళా సంఘంకు తీవ్రమైన లోటుగా భావిస్తూ కామ్రేడ్ భద్రక్క అకాల మరణం పట్ల విప్లవ జోహార్లు అర్పిస్తూ,భద్రక్క ఆశయ సాధనకై మనమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శ్రీశైలం, పుల్లన్న,కొటెం అచ్చన్న,మాజీ సర్పంచ్ జోగ వీరస్వామి, కాడబోయిన నరసయ్య, అద్దూరి వెంకన్న,బూర్కా బుచ్చిరాములు,వజ్జన్న, రామనాథం,చిన్నం లక్ష్మి,సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కుల,మత,రాజకీయలకు అతీతంగా ఆర్థిక సహాయం

## బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



**గూడూరు,ఆగస్టు24(జనంసాక్షి):**ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ మహమ్మద్ అలీ భార్య మున్నిసా బేగం ను ఆదివారం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి ఇంటికి వెళ్లి ఆమె చికిత్స నిమిత్తం రాష్ట్ర నాయకులు బూడిగే సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా బుడిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని,కుల,మత,రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా సహాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు.గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చిన తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూనం యాకయ్య,భూపతి శ్రీనివాస్,బత్తుల రామన్న,పబ్బోజు యాకాచారి, జున్నూరి వెంకన్న,బొల్లి సారయ్య,ధోనికల రమేష్, గడ్డం హరికృష్ణ,గోపగని రవి,ముల్కపురి సురేష్, ధారావత్ కీర్య,గుర్రం ప్రభాకర్,పూణెం పెద్ద వీరస్వామి,ధోనికల రామచంద్రు,మెరుగు కర్ణాకర్, పూనం సూరయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటిలో కరిగిన లవణాల కోసం

**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** ఇదేంటి భూమిమీద గుంపులు గుంపులుగా రంగు రంగుల సీతాకోక చిలుకలు వాలి ఉన్నాయి. అవి చెట్ల కొమ్మలకు, లేదా పువ్వులపై వాలి ఉండాలి కదా?అనే కదా మీ డౌట్. నిజమే సీతాకోక చిలుకలుఎక్కువగా పువ్వులపై వాలి పువ్వులో దాగి ఉన్న మకరందాన్ని ఆహారంగా తీసుకుంటాయి. ఈ సందర్బంగా ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ మాట్లాడుతూ ఒక్కోసారి అవి భూమిలో ఉన్న తేమ శాతాన్ని గుర్తించి నీటిలో కరిగి పోయిన లవణాలను పీల్చుకోవడం కోసం గుంపులు గుంపులుగా భూమి మీద వాలి లవణాలను పీల్చుకుంటాయని ఈ దృశ్యం అరుదుగా కనిపిస్తుందని ఆయన తెలిపారు.ఈ దృశ్యం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కవ్వాల్ అడవుల్లో జనం సాక్షి కెమెరాకు చిక్కింది.



# గిరిజనుల సంస్కృతి ఉట్టిపడేలా

## తీజ్ పండుగ



**సారంగాపూర్,ఆగస్టు24(జనం సాక్షి)**సారంగాపూర్ మండలం లోని కౌట్ల బి శాంతినగర్ కాలనీలో గిరిజనులు తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోధుమలను తొమ్మిది రోజులు బుట్టలో నానబెట్టి, బుట్ట వద్ద ప్రతి రోజు సాయంత్రం సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వ హించి సంతోషంగా డీజే పై నృత్యాలు చేశారు. తొమ్మిదో రోజు పూర్తయ్యే నాటికి మొలకల్లో కొన్నింటిని గిరిజన పెద్దల తలపాగాల్లో వేసి మిగిలినవాటిని సమీపంలోని చెరువులో వదిలారు. అనంతరం బుట్టలను తెచ్చిన యువతుల కాళ్లను వాళ్ల సోదరులు కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా నాయక్ రాథోడ్ సీతా రాం, జాదవ్ తేజు నాయక్, పూజారి దేవి దాస్, సాదుసింగ్, జాదవ్ గంగాధర్, బానోత్ ప్రభాకర్, బానోత్ సుధాకర్, జాదవ్, సురేష్ ,గణేష్, నారాయణ, గోవింద్, రాజు, శ్రీకాంత్, వినోద్,నవీన్, పలువురు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి శతజయంతి వేడుకలు



**సారంగాపూర్,ఆగస్టు24(జనం సాక్షి)**సారంగాపూర్ మండలం సత్య సాయి నగర్ లో శ్రీ భగవాన్ సత్యసాయి శతజయంతి వేడుకలు సేవకులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీలు, మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ని గ్రామస్తులు వినియోగించుకున్నారు. అనంతరం సత్యసాయి భజన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వంజర్ రాజు, సత్య సాయి ట్రస్ట్ సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేశ్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

## ఎస్ ఐ సాయి కుమార్



**దస్తూరాబాద్, ఆగస్టు 24 (జనంసాక్షి)::**గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్య ంలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకో వాలని స్థానిక ఎస్ ఐ సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని, ఎక్కడా వివాదాలు తలెత్తకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రజలు శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు, మద్యం సేవించి హంగామాలు చేయకూడదని స్పష్టంచేశారు. గణేశ్ విగ్రహాల నిమజ్జనం సమయానికి నిర్ణీత మార్గాలు పాటించాలని, భక్తులు పోలీసులు ఇచ్చిన మార్గ దర్శకాలకు కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి పండుగ వాతావరణం లో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్లకు సహకరించగలరని కోరారు. విగ్రహాలు పెట్టాలి అనుకునే వారు %policepor tal. tspolice.gov.in% అనే వెబ్ సైట్ లో వివరాలని నమోదు చేసుకో వాలని కోరారు. నమోదు వివరాల ప్రకారం భద్రత ఏర్పాట్లను పోలీసులు పర్యవేక్షి ంచవచ్చని ఆయన అన్నారు.

# ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**దస్తురాబాద్, ఆగస్టు 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని అకొండపేట గ్రామంలో నేతకాని కులానికి సంబందించిన రైతులు పొలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించామని కుల పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా కుల పెద్ద మాట్లాడుతూ మొదటిరోజు నేతకాని కులస్తులు నల్ల మట్టిని తెచ్చి ఎడ్ల ప్రతిమలను తయారుచేసి దేవుని దగ్గర ఉంచి పెద్దలకు నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నామని అన్నారు. రెండవ రోజు మట్టితో తయారుచేసిన ఎడ్ల ప్రతిమలను రంగురంగులతో అలంకరించి వాటిని ఊరేగింపుగా చెరువు వద్దకు తీసుకెళ్లి నీటిలో ఎడ్ల ప్రతిమలను నిమజ్జనం చేశామని తెలిపారు. మూడవరోజు గోరుగుల పండుగను నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తున బొడ్డెమ్మ ఆటలు ఆడుతూ ఉత్సవాలు నిర్వహిస్తారని కుల పెద్దలు తెలిపారు. గ్రామాల్లో ఉదయాన్నే బసవన్నలను నీటితో శుభ్రం చేసి రంగులు వేసి, మట్టి బసవన్నలను తయారుచేసి పూజలు నిర్వహించామని అన్నారు. కొత్త దుస్తులు ధరించి పండుగలో పాల్గొని, తీపి వంటకాలను ఎడ్లకి ఆరగించి తమ తమ గల్లీలో ఉన్న ఆలయాల వద్దకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల పెద్దలు రైతులు హాజరయ్యారు.

# సుర్జాపూర్ గ్రామంలో మెగా ఉచిత వైద్యశిబిరం




**ఖానాపూర్ రూరల్ 24 ఆగష్టు (జనం సాక్షి):** సుర్జాపూర్ గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగు వంటి వ్యాధులతో బాధపడుతుండంతో ఇట్టి విషయం ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బుక్యా జాన్సన్ నాయక్ దృష్టికి సుర్జాపూర్ గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు తీసుకుపోగా నిర్మల్ రమేష్ రెడ్డి డాక్టర్ కు విషయం వివరించగా వారి హాస్పిటల్ సిబ్బంది ని సుర్జాపూర్ గ్రామానికి పంపగా దాదాపు 400 నుండి 500 మంది రోగులకు ఉచితం గా వైద్యపరీక్షలు చేసి మందులను అందించారు.ఈ సందర్భంగా వారికి సీజనల్ వ్యాధుల పట్లా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ , డాక్టర్ శ్రీనివాస్ పరమల ,డాక్టర్ నాగరాజ్ ఆర్తో ,వారి సిబ్బంది మరియు %దీ=హా% పార్టీ సీనియర్ నాయకులు బూసి నరేందర్ ,గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అనుపహరీష్ , పార్టీ గ్రామ అధ్యక్షులు జంగిలి రాజేందర్ ,నాయకులు బక్కశెట్టి అశోక్ , బొమ్మన రాకేష్ ,రేండ్ల రాజేందర్ ,మంగళారపు రాజేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులు నిర్వహించు

## భక్తులు తప్పక పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 24(జనంసాక్షి):** ములుగు లోని గణపతి నవరాత్రులు నిర్వహించే ప్రతి ఊరిలో ఎన్ని విగ్రహాలు ఉన్న అట్టి ఉత్సవాలు నిర్వహిచే భక్తులు తప్పకుండ ముందుగా పోలీస్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి. ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ముందస్తు సమాచారం కోసం పోర్టల్ ఏర్పాటు చేసి దానికి అనుగుణంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున దిగువన ఇవ్వబడిన పోర్టల్ నందు తప్పకుండ అందరూ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి పోర్టల్ లింక్ ను సంబంధిత విపిఓలు మీయొక్క విలేజ్ వాట్సాప్ గ్రూప్ నందు షేర్ చేయడం జరుగుతుంది అని తెలిపి అందరూ ఎన్రోల్మెంట్ చేసుకొని సహకరించాలని కోరడం జరిగింది. అట్టి పోర్టల్ లో విగ్రం యొక్క ఎత్తు, నిమజ్జనం తేదీ, నిమజ్జన స్థలం, కమిటీ సభ్యుల వివరాలు,మొదలగు వివరాలు నమోదు చేయాలని తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు




**చెన్నారావుపేట, ఆగస్టు 24(జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆదివారం పరామర్శించారు. మండలంలోని 16 చింతల తండ గ్రామానికి చెందిన బానోత్ పీరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జక్క అశోక్, మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ కుమార్, బోడ రవి, బానోత్ విక్రమ్, పాల్గొన్నారు.

# గణపతి పండుగను

## ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ముల్కనూర్ ఎస్ఐఎం రాజు




**భీమదేవరపల్లి:ఆగస్టు24(జనంసాక్షి):** గణపతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి స్థానిక ఎస్ఐఎం.రాజు అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. విగ్రహాల ప్రతిష్టాపన, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలకు ముందుగా పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా నిర్వహిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతేకాకుండా శబ్ద కాలుష్య ం, రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక సమన్వయంతో పండుగను జరుపుకుం టేనే ఆనందభరితమైన వాతావరణం ఏర్పడుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నల్లబెల్లి, ఆగస్ట్ 24 (జనంసాక్షి):** మండలంలోని గోవిందాపురం గ్రామ మాజీ సర్పంచ్ కరివెందుల వెంకట్ రెడ్డి తండ్రి కరివెందుల నరసింహమూర్తి శనివారం రాత్రి మృతి చెందగా అతని పార్థివ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. పెద్ది వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి, మండల నాయకులు రవీందర్ రెడ్డి, సీతారాంరెడ్డి, శివారెడ్డి, సురేష్, భాస్కర్,చంద్రమౌళి, రాజు ఉన్నారు.

# టీడీపీ జెండా గద్దె తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, ఆగష్టు 24, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని 27వ వార్డు హనుమాన్ బస్తీ, గ్రంథాలయం ముందు ఉన్న టీడీపీ జెండా గద్దెను తొలగించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని టీడీపీ పట్టణాధ్యక్షుడు ఠాకూర్ మణిరామ్ సింగ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని టీఎస్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు బెల్లంపల్లి బెల్లంపల్లి పట్టణంలోని 27వ వార్డు అనుమాను బస్తీ చౌరస్తా గ్రంథాలయం ముందు ఉన్న టీడీపీ జెండా గద్దెను, బూడిది గడ్డ బస్తీ నీళ్ల ట్యాంకు దగ్గర వినాయక మండపానికి దగ్గర్లో ఉన్న టీడీపీ జెండాగద్దెను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. టీడీపీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిన పార్టీ అని, జెండాలను తొలగించడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమే అన్నారు. ఏ పార్టీ వారైనా ఎవరైనా ప్రజల సంక్షేమం గురించి పనిచేసేందుకు పోటీ పడాలి తప్ప పార్టీ జెండాలను తొలగించడం సరైనది కాదన్నారు. వెంటనే నిందితుడిని గుర్తించి పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. చౌరస్తాలో



ఉన్న సిసి టీవీ పుటేజులను పరిశీలించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు మల్లయ్య, ఓ జీవరత్నం, గద్దెల నారాయణ, సిహెచ్ రమేష్, ఏం గోపాల్, బి సత్యనారాయణ, గైని తిరుపతి, ఎస్కె అస్గర్ భాష, ఆర్ గంగాధర్ గౌడ్, కొత్తూరు నారాయణ, మేకల రాజయ్య, ఎండి హసన్, ఎస్ రవి, మేకల నర్సింగ్, పోతుల రాములు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న మంత్రి సీతక్క

- పనుల జాతర ఒక ప్రహసన కార్యక్రమం
- గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు రూపాయి చెల్లింపు లేదు
- సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 24 (జనంసాక్షి):** ఫైల్ నెంబర్ ౦1పనుల జాతర పేరిట ప్రజలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తప్పుదారి పట్టిస్తుందని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటివరకు 1 రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ లబ్ధి పొందినందుకు పనుల జాతర కార్యక్రమం కొనసాగింపు ఒక ప్రహసన కార్యక్రమంగా అభి వర్ణించారు. గ్రామపంచాయతీలో కార్యదర్శిలు అప్పులు చేసి పనులు చేస్తున్నప్పటికీ వారికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడంలో ప్రభుత్వం భయపడుతుందని, ఎక్కడ ఓడిపోతానని అంతర్ మదనం లో కాంగ్రెస్ నాయకులు ఉన్నా రని అన్నారు. వెంటనే ప్రజలను మమ్మి పెట్టే కార్యక్రమాలకు స్వస్తి పలికి, అభివృద్ధికి కృషి చేసే విధంగా ఎన్నికల నిర్వహి ంచాలని హితవు పలికారు.



పారిశుధ్య కార్మికులకు గ్రామాల్లో జితాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు గ్రామపం చాయతీలకు నిధులు కేటాయించకుండా, అటు సిబ్బందికి వేతనాలు చెల్లించక పోవడంతో రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు.

## ఘనంగా ఎడ్ల పండగ వేడుకలు..



**కడెం: ఆగస్టు 24(జనంసాక్షి):** కడెం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో (ఎడ్ల పండుగ) పొలాల అమావాస్య పండుగ వేడుకలు ఆదివారం రోజున ఘనంగా జరుపుకున్నారు. ఎడ్లను, ఆవులు, గేదెలను అందంగా రకరకాల రంగులతో, పూలమాలలతో అలంకరించి ఊరంతా తిప్పుతూ వాటికి నైవేద్యాలు సమర్పించారు.మండలంలోని మాసాయిపేట గ్రామంలో రైతులు తమ పశువులను పూజించి మట్టితో చేసిన ఎడ్లను రైతులు ప్రతి ఇంటి నుంచి ఆటపాటలతో తీసుకొచ్చి నీటిలో వాటిని నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని కులస్తులు, గ్రామ రైతులు, ఉన్నారు.

# యువకుడి అదృశ్యం




**దస్తూరాబాద్ ఆగస్టు 24 (జనంసాక్షి):** మండలంలోని గొడిసేర్యాల గ్రామానికి చెందిన ఓ యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. వివరాల్లోకిలితే గ్రామానికి చెందిన రత్నాల రాజేష్ (25) బుధవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారంలో పని ఉందని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు,తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. అతను ఇంటి నుండి బయలుదేరినప్పుడు ఆకుపచ్చ రంగు చొక్కా,బూడిద రంగు నైట్ ప్యాంట్ ధరించినట్లు తెలిపారు. ఆదివారం అతని తండ్రి రాజన్న పిర్యాధు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అదృష్యమైన వ్యక్తి కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని, ఈ నంబర్లకు 8712659523, 8712659527 వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఏడిసిసి బ్యాంక్ డీజీఎం భాస్కర్ రెడ్డి



**సారంగాపూర్, ఆగస్టు 24(జనంసాక్షి):** సారంగాపూర్ మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని అదిలాబాద్ ఏడిసిసి బ్యాంక్ డిజిఎం భాస్కర్ రెడ్డి కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ కవిత లు ఆదివారం దర్శగించుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదాలు అందజేశారు ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ భోజ గౌడ్ సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ స్టాప్ శివ అభిలాష్ గౌడ్ గోల్డ్ అప్రైజర్స్ శరత్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడు



**మంగపేట ఆగస్ట్ 24(జనంసాక్షి):** ప్రమాదశాత్తు బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన ఆదివారం మధ్యాహ్నం మండలంలోని కొత్తపేటకు వెళ్ళే మార్గంలోని జబ్బునిగూడెం క్రాస్‌లో చోటుచేసుకుంది. ప్రత్యేక సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం సెంట్రింగ్ పనులకు వెళుతున్న యువకుడు నిఖిల్ జబ్బోనిగూడెం క్రాస్ రోడ్డులో గల మూలమలుపు వద్ద వ్యవసాయ కూలీలు ఒక్కసారిగా రోడ్డు మార్గం పైకి రావడంతో వారిని తప్పించబోయి పక్కనే ఉన్న చెట్టు ను బలంగా ఢీ కొట్టడం జరిగిందని వారు తెలిపారు. నిఖిల్ మండలంలోని కమలాపురం సాయిబాబా టెంపుల్ కాలనీకి చెందిన వాడని కొత్తపేట లో సెంట్రింగ్ పనుల నిమిత్తం వెళ్ళే సమయంలో కూలీలను తప్పించబోయి చెట్టును ఢీ కొట్టడంతో నిఖిల్ తలకు తీవ్రంగా గాయాలై స్పృహకోల్పోయినట్లు తెలిపారు.

# వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై కార్యకర్తలతో సమావేశం



**నర్సంపేట ఆగస్టు 24 (జనంసాక్షి):** వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం హనంకొండ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో వికాస తరంగిణి కార్యవర్గ మరియు కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు బచ్చు.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం గురించి ఉమ్మడి వికాస తరంగిణి శాఖల సభ్యుల వారికి సూచనలు ఇచ్చారు మిమి గ్రామాల్లో ఇల్లు ఇల్లు సందర్శించి కుటుంబంలో ఆరోగ్యము గురించి తెలుసుకొని ప్రాథమిక పరిక్షలు చేసిన అనంతరం వ్యాధి ఎస్టేజిలో ఉన్నది అనేది హాసుపత్రి డాక్టర్ లు నిర్ధారణ చేసి చికిత్స కై పూర్తి ఉచితంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి విధి విధానాలతొ మొదటి స్టేజి లో క్యాన్సర్ ని గుర్తిచి ఆరోగ్యం బాగుపచే లక్ష్యంగా వికాస తరంగిణి వారు సైనికులుగా పని చేయాలనీ ఒక లక్ష పై మందికి ప్రధమ చికిత్స కు రావాలని ఉదాహరనకు గుట్కా, తంబాకు తినేవారు, ఆల్కహోల్, సిగరెట్ అలవాటు ఉన్న వారికి మహిళ లో ఎన్నో రుగ్మతలు ఉటాయి, ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని వారికీ క్యాన్సర్ వేరే వ్యాధులు వచ్చే అవకాశాలు ఉటాయని చెప్పారు, వరంగల్ లో వికాస తరంగిణి పని చేస్తే అది ప్రారంభ పునాది దిగ్విజయం అని జీయర్ స్వామి వారు చెప్పారు, కార్యక్రమంలో వివిధ శాఖలు నర్సంపేట, తిరుమళాయ పాలెం, గుండెప్పాడు, ఆత్మకూర్, ఖాజీపేట, వరంగల్, హనంకొండ, ధర్మారం, ఉమ్మడి వరంగల్,.ములుగు కార్యకర్తల సమక్షంలో ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ కి సంబంధించిన డాక్టర్స్ వారి బృందం వికాస తరంగిణి శాఖల సమక్షంలో గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తేకుసుకొని క్యాన్సర్ పై అవగాహనా వ్యాధి బాధితులను గుర్తించి బాధ్యతలు తీసుకున్నారు.. ఇట్టి కార్యక్రమంలో అందరూ కూడా కంకణ బద్ధులై సమాజ సేవలో ఉండాలని చెప్పారు. ఆనంతరం కార్యక్రమం ప్రసాద వితరనతొ కార్యక్రమం సుసంపన్నం ఐనది

# ఏరియా హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్




**భూపాలపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మల్లారెడ్డి నారాయణ స్పెషలిస్ట్ డాక్టర్లచే సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్‌ను సి అండ్ ఎండి బలరాం నాయక్, డైరెక్టర్, పా గౌతం పోట్రూ ఆదేశాల మేరకు, చీఫ్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ రాజ్ సూచన మేరకు భూపాలపల్లి ఏరియా జీఎం ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన మెడిసిన్ లు మరియు ఆరోగ్యం పట్ల , ఆహారం తీసుకోవలసిన విధానం పట్ల, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ క్యాప్ ను ఏర్పాటు చేసినందుకు, ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఇలాంటి వైద్య సేవలు ఇంకా సింగరేణి యాజమాన్యం సింగరేణి కుటుంబాలకు అందించాలని, వరంగల్ హైదరాబాద్ కు వెళ్లాలంటే మాకు చాలా వ్యయ, ప్రయాసలు అవుతున్నాయని, కనుక ఇంకా కొన్ని విభాగాల స్పెషలిస్ట్, డాక్టర్లను వైద్య సేవలు, అందించుటకు కృషి చేయాలని ఉద్యోగులు, జిఎం కోరారు జిఎం సానుకూలంగా స్పందించి తదుపరి నిర్వహించే క్యాంపులో ఇంకా కొంతమంది నిపుణుల డాక్టర్లచే నిర్వహిస్తామని, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జియో కవింద్ర, సీఎంఓఐ భూపాలపల్లి అధ్యక్షులు నజీర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధిరాలు, శ్రీమతి శేషారత్నం, ఇంచార్జ్ ఏసీఎంవో డాక్టర్ గోపి కృష్ణ , సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, డాక్టర్ పి ఎస్. గౌతమ్ కార్డియాలజిస్ట్,డాక్టర్ ఉజ్వల్ గాజుల గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, డాక్టర్ ఏ జగదీష్ న్యూరాలజిస్ట్,డాక్టర్ కే .శేషు మోహన్ యూరాలజిస్ట్, ఏరియా ఉన్నతాధికారులు, ఏరియా హాస్పిటల్ లోని డాక్టర్లు, సిబ్బంది, పాల్గొన్నారు అని ఏరియా అధికార ప్రతినిధి మారుతి ప్రకటన తెలియజే శారు.

# అధ్వానంగా మారిన మున్సిపాలిటీలోని రోడ్లు డ్రైనేజీలు

- సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 24 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, డ్రైనే జీ వ్యవస్థ పూర్తిగా అద్వానంగా మారాయని సిపిఎం ఘణపురం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు మునిగెల రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ నాయకులతో కలిసి ఘన్పూర్ 1వ వార్డు, 13వ వార్డు, 16వ వార్డు లను పరిశీలించడం జరిగింది. అనంతరం రమేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీగా ఏర్పడిన ఘన్పూర్ అభివృద్ధికి నోచుకోకుండా ఉందని పూర్తిగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిందని రోడ్లపై మురుగు నీరు చేరి దుర్వాసన వస్తుందని డెంగ్యూ, మలేరియా వంటి రోగాలబారిన ప్రజలు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతు ప్రమాదాలకు గురవుతు న్నారని అన్నారు. శివుని పెల్లి అంబేద్కర్ చౌరస్తాలో, ఘన్పూర్ గాంధీ చౌరస్తాలో, అక్కడక్కడ మధ్యలో రోడ్లు దెబ్బతిన్నాయని మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నా రు.ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, కమిషనర్ స్పందించి సరియైన ప్రణాళికతో డ్రైనేజీ,రోడ్లను అభి వృద్ధి పరచాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఆందోళ నలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఘన్పూర్, శివునిపెల్లి శాఖ కార్యద ర్శులు చిలుముల్ల భాస్కర్, భూశెట్టి రాంబాబు, నాయకులు అమరాజు బాబు, ఇనుగాల దామోదర్ రెడ్డి, వారాల లింగయ్య పాల్గొన్నారు.

# వికలాంగులకు పెన్షన్ పెంచాలని చలో హైదరాబాద్



**భూపాలపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):** వికలాంగులకు మిషన్ పెంచాలని సెప్టెంబర్ 9నచలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి పట్టణంలోని 11వ వార్డు డబల్ బెడ్ రూమ్ వద్ద వికలాంగులచే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సెప్టెంబర్ 9న వికలాంగుల చేత హైదరాబాదులో మహాగర్జన నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహా ధర్నా వికలాంగుల పెన్షన్ రూపాయలు 4000 నుండి 6000 వృద్ధులు, వితంతువుల , బీడీ, చేనేత, కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 కు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ నూతన పెన్షన్లు అందియాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ , భూపాలపల్లి టౌన్ ఇంచార్జి నేరుపటి అశోక్ మాదిగ , వికలాంగుల జిల్లా నాయకులు గణేష్ పల్లకొండ, సమ్మయ్య బెంబేడి , కార్తీక్ గాజుల, సంధ్య, సి కుమార్ ,దుర్గం శారద, జాజి మల్లేశ్వరి పాల్గొన్నారు.

# ఈ బురద రోడ్డును బాగు చేయరూ...!

- ఇబ్బందులు పడుతున్న కస్తూర్బా ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీవాసులు



**చెన్నారావుపేట, ఆగస్టు 24 (జనంసాక్షి):** మండలంలోని నంబర్ వన్ కాలనీలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు వెళ్లే రహదారి గుంతల మయమై బురద మయంగా మారింది. వర్షం వస్తే గుంతల్లో నీళ్లు నిలుస్తూ చిత్తడిగా మారుతుంది. అంతేకాక రోడ్డుపైన గుంత పడి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి గుండా వెళ్లాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీవాసులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పాలకులు, అధికారులు స్పందించి గుంతల మయమై బురదమయంగా మారిన రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థుల ప్రాణాలకు ముప్పు

## కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- డీఎస్పీ సంపత్ రావు




**భూపాలపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని రెసిడెన్షియల్ స్కూల్ లో త్రాగునీటిలో విషపదార్థం కలపబడిన ఘటనపై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవానాయక్ ఇచ్చిన పిటిషన్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన విషయం విదితమే. దర్యాప్తు ప్రక్రియలో నిందితుడిగా గుర్తించబడిన సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్ ను ఈ రోజు అదుపులోకి తీసుకొని విచారణ జరిపి అరెస్ట్ చేసి నామని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా దారుణ చర్యలకు పాల్పడిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేసులో ఇతరుల ప్రమేయం ఉన్న అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని, దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతోందని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నరేష్ ,ఎస్ఐ సాంబమూర్తి పాల్గొన్నారు.

# బిజెపి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**మల్హార్, ఆగస్టు 24(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ మల్హార్ రావు మండల నూతన కార్యవర్గాన్ని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మంథని నియోజకవర్గ ఇంచార్జీ చంద్రపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారయణ రెడ్డి, మంథిని నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్ రావు ల ఆధ్వర్యంలో శనివారం మంథని లో జరిగిన సమావేశంలో మల్హార్ రావు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా అంగజాల రాకేష్, వేమునూరి సతీష్, అజ్మీరా అక్కీరాం నాయక్, ప్రదాన కార్యదర్శి గా తోటపల్లి తిరుపతి రెడ్డి, వెన్నపురెడ్డి తిరుపతిరెడ్డి కోశాధికారిగా గంగాధరి సమ్మయ్య గౌడ్, కార్యదర్శులుగా మల్క కవిత, జంగా నారయణ, తాటికొండ లింగయ్య, గాదనవేన రాజయ్య, పులిగంటి రాజమల్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ నిషాన్ పాషలు ఎన్నికైనట్లు తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి 40వేల ఆర్థిక సహాయం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 24 (జనంసాక్షి):** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మరణించిన రేండ్ల రాజు (హెడేన్) కుటుంబానికి ఆదివారం రోజున ప్రతి 40 వేల రూపాయలు మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారాయణ ఆధ్వర్యంలో తోటి స్నేహితులు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల రాజ నారాయణ,గజ్జల రాజు, బొల్లు లక్ష్మి,రేండ్ల సమ్మయ్య, రేండ్ల శ్రీనివాస్, తాటికొండ రవి, చట్ల రామ్ కన్నా, గట్టువినయ్, మారేడుపాక మోహన్, గట్టు చిరంజీవి, గన్ను సురేష్, గట్టు మురళి, స్నేహితులు పాల్గొన్నారు.

# సినీ నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్



**గణపురం, ఆగస్టు 24 (జనంసాక్షి):** తెలంగాణ మూవీ టివి డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అసోసియేషన్.స్థాపించి 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సోమవారం నుండి ప్రారంభం కానున్న పుష్కర మహోత్స వాలను విజయవంతం చేయాలని సినీనటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలోఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పుష్కర మహోత్సవం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ సభ్యులు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నటీ నటులు అధిక సంఖ్యలో హాజరై పుష్కర మహోత్సవమ్ విజయవంతం చేయాల ని పిలుపునిచ్చారు.

# పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

**చెన్నారావుపేట, ఆగస్టు 24 (జనంసాక్షి):** పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... పాపయ్యపేట గ్రామానికి చెందిన భూక్య జామ్లా (52) గత 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. జామ్లా కుమారుడు స్వామి ఇంటి వద్దకు వచ్చి చూడగా అప్పటికే పురుగుల మందు తాగిన తన తండ్రి జామ్లాను గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా జయముకి కాలేజీ వద్దకు రాగానే మృతి చెందినట్లు తెలిపారు. మృతిని కుమారుడు స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# మృతుడి కుటుంబానికి
# రూ. 17వేల 800 ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, ఆగస్టు 24(జనంసాక్షి):** మృతుడి కుటుంబానికి రూ.17 వేల 800 ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందించారు. అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మౌలానా తండ్రి సయ్యద్ అసూల్ ఇటీవల మరణించాడు. అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.17 వేల 800 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మాజీ వార్డ్ మెంబర్ మురహరి శంకర్, ఊరుకొండ వెంకన్న, ఊరుగొండ కుమార స్వామి, గుండెబోయిన రమేష్, గోనె స్వామి, జన్ను స్వామి, సింగరబోయిన రాజు, బండి దిలీప్, మురహరి రఘు, దార రంజిత్, ఉరుగొండ రమేష్, నాంపల్లి అబ్బయ్య, మామిండ్ల రాజు, కడుదూరి రఘు, అయిత రామోహన్, గోనె రాజన్న, నాంపల్లి మహేందర్, ఊరుగొండ రాజ్ కుమార్, దయ్యాల రాజు, పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో
# నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలి


- మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్



**టేకుమట్ల ఆగస్టు 24 (జనంసాక్షి):** నేడు 25-8-2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు మండలంలోని పలు ప్రజా సమస్యలపై మండల కేంద్రంలో నిర్వహించే ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి మండల ఇన్చార్జి లింగంపల్లి ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండలంలోని పలు సమస్యలపై తహసీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ తెలిపారు . కావున మండలంలోని సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# సిపియస్‌ను రద్దు చేయడమే పీఆర్‌టీయు తెలంగాణ ప్రధాన లక్ష్యం

**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి):** cps ను రద్దు చేయడమే పీ ఆర్ టీ యూ తెలంగాణా ప్రధాన లక్ష్యం అని జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్ లు అన్నారు. ఆదివారం పి ఆర్ టీ యు తెలంగాణ అధ్వర్యంలో హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగిన విరమణ దీక్ష కార్యక్రమంలో పాల్గొని వారు పై విధంగా డిమాండ్ చేశారు.పదేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వాన్ని %CPS% కావాలో %OPS% కావాలో నిర్ణయించుకోవాలని అప్పటి కేంద్ర మంత్రి శ్రీమతి నిర్మలా సీతా రామన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా మాకు %ఎజూం% విధానమే కావాలని అప్పటి తెలంగాణ ప్రభుత్వం 2014 ఆగస్టు 23 న కోరడం శోచనీయమని వారు నిరసన వ్యక్త పరిచారు.అప్పటి నుండి పదేళ్ల పాటు ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ వారిపై ఉక్కు పాదం మోపిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల ఒక %CPS% ఉద్యోగి పదవీ విరమణ పొందినప్పుడు వారికి 1200 రూపాయలు మాత్రమే పెన్షన్ రావడంతో ఆ ఉద్యోగి కుటుంబం ఎలా బ్రతకాలో ప్రభుత్వమే తెలుపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వర్‌ఆఎవ విధానాన్ని రద్దు చేసి %ops% విధానాన్ని అమలు పరుస్తూ %CPS%




ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి బాబన్న, పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి వివేక్ భవానీ మడావి కొండూ పాల్గొన్నారు.

# కేఆర్‌కే కాలనీలో కార్డెన్ అండ్ సర్చ్

- మూడు గంజాయి మొక్కలు, 10 గ్రాముల ఎండు గంజాయి లభ్యం
- 200 మంది పోలీసులతో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు

**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో పోలీసులు కే ఆర్ కే కాలనీలో ఉదయం 5గంటలంచి కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించారు. నార్కోటిక్ రోమా అనే జాగిలంతో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక కేఆర్ కే కాలనీ లో డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది పోలీసులతో ఉదయం 5 గంటల నుండి కార్డెన్ అండ్ సెర్చ్ ను నిర్వహించి కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 70 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోలు, ఒక కారు తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నార్కోటిక్గ్ రోమా అనే జాగిలం సహాయంతో తనిఖీ చేయగా ఒక ఇంట్లో మూడు గంజాయి మొక్కలు ఇంకా 10 గ్రాముల ఎండు గంజాయి లభ్యం అయ్యింది. అదేవిధంగా తనిఖీలలో 29 క్వార్టర్ లిక్కర్ బాటిల్స్ ను స్వాదీనం చేసుకున్నారు.ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో ఈ సందర్భంగా డిఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించ కూడదని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమని బంధనలు పాటిస్తూ



వాహనాలను నడపాలని సూచించారు. కాలనీలలో కొత్తవారికి అద్దె ఇచ్చే సమయంలో సరైన ఎంక్వయిరీ చేసుకుని ఇవ్వాలని సూచించారు. నేరాలు చేస్తూ, తప్పులు చేస్తూ కాలనీలలో నేరస్తులు ఉంటారని ప్రజలు గమనించాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి,ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐలు, ఏసైలు హెడ్ కానిస్టేబుల్‌లో, సిబ్బంది రిజర్వ్ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఆగష్టు 24, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 344వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్తదాత (సౌదీదేశం) సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, సిద్దమల్ల రఘు, మాటూరి వరప్రసాద్, మేడిపల్లి రమేష్, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కేశబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, ఆగస్టు 24 (జనంసాక్షి):** మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని కట్టయ్య పల్లెకు చెందిన మంకు శశిరేఖ (60) ట్రాక్టర్ ప్రమాదంలో మరణించింది. ఆమె మృతదేహం పై పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఉప్పరపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కోన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన వట్టె సంపత్ రెడ్డి, మధుకర్ రెడ్డిలను భూమి విషయంలో కొందరు గొడవపడి దాడి చేసి కొట్టారు. దీంతో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిద్దరిని పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు అమ్మ రాజేష్, అనుముల కుమారస్వామి, మాజీ సర్పంచ్ లు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, బానోతు లాల్ సింగ్, మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, చింతకింది అశోక్, తూటి శ్రీనివాస్, జున్నుతుల మహేందర్ రెడ్డి, ములుక సాంబయ్య, మంతుర్తి అన్వేష్, అందె వెంకట్రాములు, షేక్ షరీఫ్, భూక్య కిషన్ నాయక్, పాల్గొన్నారు.